నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి భట్టి

- మెక్సికో వేదికగా 18 నుంచి ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరుకానున్నారు. ఈ నెల 18 నుంచి 21 వరకు.. మెక్సికో దేశంలో న్యూవోలియోన్‌లోని మోంటిగ్రో నగరంలో జరగనున్న 19వ ప్రపంచ నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లును నిర్వాహకులు ఆహ్వానించారు. ప్రగతి కోసం శాంతి అనే ప్రధాన అజెండాతో ఈ సమావేశాలు జరగనున్నాయి. 200వ వేడుకలో నోబెల్ గ్రహీతలు, ప్రపంచ శాంతి న్యాయవాదుల సామూహిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఆహ్వానంలో తెలిపారు. ఒత్తిడితో కూడిన ప్రపంచ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ, వ్యూహాలను ఈ శిఖరాగ్ర సమావేశంలో రూపొందిస్తామని ఆహ్వాన పత్రికలో పేర్కొన్నారు.

గుజరాత్‌కు భట్టి

ఆదివారం హైదరాబాద్ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గుజరాత్ బయలు దేరారు. ఆ రాష్ట్రం గాంధీనగర్‌లోని మహాత్మ మందిర్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ నెల 16 నుంచి 18 వరకు జరుగుతున్న నాలుగో గ్లోబల్ రినవేబుల్ ఎనర్జీ ఇన్‌వెస్టర్స్ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

ఫార్మా సిటీపై స్పష్టతివ్వండి

- ముఖ్యమంత్రికి కేటీఆర్ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లో తలపెట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందా? లేదా? అనే అంశంపై స్పష్టతనివ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేక రాశారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్‌ను నెంబర్ వన్‌గా నిలిపే ఉద్దేశంతో ఫార్మా సిటీ అనే బహత్తరమైన ప్రాజెక్ట్‌ను గత ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. వెయ్యికి కంపెనీలు, ఏటా రూ. 80 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులను తయారుచేస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి కీలకమైన రంగాన్ని మరింత ప్రోత్సహిస్తే రాష్ట్రానికి ఆదాయం పెరగటంతో పాటు యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున మేలు చేసే ఫార్మాసిటీ ప్రాజెక్ట్ పై గందరగోళం నెలకొన్నదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని రద్దు చేస్తున్నట్టు సీఎం ప్రకటించటంతో పెట్టుబడులు పెట్టే సంస్థలు ఆందోళన చెందాయన్నారు. భూములు ఇచ్చిన రైతులు, పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన సంస్థలతో సంప్రదింపులు జరపకుండా ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించారు. సరైన రోడ్ మ్యాప్ లేకుండా సీఎం చేసిన ప్రకటనతో ఫార్మా సిటీ భవితవ్యం ఏంటన్న ప్రశ్న తలెత్తుతోందన్నారు. ఒకవేళ ప్రభుత్వం ప్రాజెక్ట్‌ను రద్దు చేయాలని భావిస్తే భూములిచ్చిన రైతులకు వాటిని అప్పగించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ కోసం ఇచ్చిన భూములను వేరే అవసరాలకు వాడితే న్యాయపరమైన సమస్యలు కూడా తప్పవని హెచ్చరించారు.

రూ.2 కోట్లు విరాళం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సువెన్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సంస్థ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.రెండు కోట్లను విరాళంగా అందించింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో ఆ సంస్థ చైర్మన్ అండ్ సీఈఓ వెంకట్‌జాస్తి ఆయనకు చెక్‌ను అందచేశారు.

17న విమోచన దినోత్సవం నిర్వహించాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎల్పీ నేత ఏలేటి లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఈ నెల 17న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓవైసీలకు భయపడే అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమైక్యత దినోత్సవం అంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవం అంటున్నదన్నారు.

ఆ రెండు పార్టీలూ ఒక్కో పేరుతో తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకుంటే ప్రజల నుంచి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్వహించడం లేదో అర్థం కావడం లేదని ప్రశ్నించారు.

ముస్లింలకు గవర్నర్ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన ఈద్ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా రాష్ట్రంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త బోధించిన కరుణ, సహనం, ఐక్యత, సామరస్యం వంటివి స్ఫూర్తిదాయకమని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాంతి, సౌభ్రాతృత్వం ఉండాలని కోరారు. కరుణ, దయ, విశ్వాసం, నమ్మకం, శ్రమ వంటి ఆయన లక్ష్యాలు తోటివారికి అందాలని ఆకాంక్షించారు. ఆయన జన్మదినోత్సవం సందర్భంగా సమాజంలో ఐక్యత, సామరస్యం, శాంతి, సోదరభావం పెంపొందించాలని సూచించారు.

ఆరు వందే భారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోడీ

ఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ కొత్తగా ఆరు వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. ఆదివారం ఆ రైళ్లను వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఆరు రైళ్లు టాటానగర్ - పట్నా, బ్రహ్మపూర్ - టాటానగర్, రూర్కెలా - హౌరా, డియోగఢ్ - వారణాసి, భాగల్పూర్ - హౌరా, గయా - హౌరా లాంటి ఆరు కొత్త మార్గాల్లో ప్రయాణికులకు సేవలు అందించనున్నాయి. అనంతరం వివిధ రైల్వే ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేశారు. కాగా వందే భారత్ రైళ్లు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పటికే 24 రాష్ట్రాలు, పలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిత్యం 120 ట్రిప్పులతో ప్రయాణికులకు సేవలు అందిస్తున్నాయని వెల్లడించింది.

పశ్చిమబెంగాల్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాలకు రెడ్ అలెర్ట్

ఢిల్లీ : పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాలకు భారత వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఈ రాష్ట్రాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. ఆ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంది. ఈనెల 17 వరకు భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని హెచ్చరించింది. వాతావరణ పరిస్థితుల దష్ట్యా సోమవారం వరకు ఉత్తర బంగాళాఖాతంలోకి వెళ్లవద్దని మత్స్యకారులకు సూచించింది. అలాగే భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈశాన్య రాష్ట్రాల్లో ఐఎండీ 'ఎల్లో' అలర్ట్ ప్రకటించింది. మిజోరాం, త్రిపుర రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంది. అసోం, మేఘాలయాలకు భారీ వర్ష సూచన ఉందంది. ఈశాన్య రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది.

గణేష్ నిమజ్జనం.. అర్ధరాత్రి వరకు మెట్రో సర్వీసులు

రెండు రోజుల పాటు ప్రత్యేక సర్వీసులు

- వినాయక ఉత్సవాలతో ప్రతిరోజూ మెట్రోలో 5లక్షల మంది ప్రయాణం
- నిమజ్జనం ముగిసేవరకు అవసరాన్ని బట్టి అదనపు రైళ్లు నడుపుతాం : మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో వినాయక ఉత్సవాలు కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో మెట్రో రైల్‌లో ప్రయాణించిన వారి సంఖ్య రికార్డుస్థాయిలో నమోదవుతోంది. ప్రతిరోజూ ప్రయాణీకుల సంఖ్య సుమారు ఐదు లక్షల మార్కును దాటుతోంది. ఖైరతాబాద్ గణేష్ సందర్శకులతో ఈ రద్దీ మరింత పెరిగింది. ఒక్క శనివారమే ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌లో మొత్తం 94వేల ఫుట్‌ఫాల్ నమోదు కాగా, ఈ స్టేషన్‌ల్లో 39వేల మంది మెట్రో రైలు ఎక్కగా.. 55వేల మంది రైలు దిగారని మెట్రో అధికారులు చెబుతున్నారు. మంగళవారం ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనంతో పాటు గణేష్ శోభాయాత్ర నేపథ్యంలో గ్రేటర్ ప్రజలు హుస్సేన్ సాగర్‌కు భారీగా తరలిరానున్న నేపథ్యంలో మెట్రో స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోనున్నాయి. దాంతో మంగళవారం నుంచి రెండు రోజుల పాటు అర్ధరాత్రి వరకు ప్రత్యేక రైళ్లు నడపాలని హైదరాబాద్ మెట్రో నిర్ణయించింది. ఈ మేరకు ఆదివారం హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి.. ఎల్అండ్‌టీ మెట్రో సీఎండీ కేవీబీ రెడ్డితో పాటు ఇతర సీనియర్ అధికారులతో సమావేశమై ప్రత్యేక ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. నాగోల్-రాయదుర్గం, ఎల్‌బీనగర్-మియాపూర్, జేబీఎస్-ఎంజీబీఎస్ స్టేషన్ కారిడార్లలో సర్వీసులు అందుబాటులో ఉంటాయని, ఈ నెల 17వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంట వరకు మెట్రోకు చెందిన మూడు కారిడార్లలోని అన్ని చివరిస్టేషన్ల నుంచి మెట్రో రైళ్లు బయలుదేరి.. అర్ధరాత్రి 2:00 గంటలకు అంటే బుధవారం తెల్లవారుజామున చివరి స్టేషన్‌కు చేరుకోనున్నట్టు ఆయన వివరించారు. ఖైరతాబాద్, లక్డీకపూల్ మెట్రో స్టేషన్లలో అదనపు పోలీసులు, ప్రయివేట్ సెక్యూరిటీ సిబ్బందిని మోహరించామని, డిమాండ్‌ను బట్టి కొన్ని మెట్రో స్టేషన్లలో అదనపు టికెట్ కౌంటర్లు, అదనపు రైళ్లు నడపనున్నట్టు తెలిపారు. 18న ఉదయం 6 గంటలకు యథాతథంగా మెట్రో రైల్ కార్యకలాపాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రయాణికులు తమ భద్రతతో పాటు సురక్షితమైన ప్రయాణం కోసం మెట్రో రైలు భద్రతా సిబ్బంది, ఇతర సిబ్బందికి సహకరించాలని ప్రయాణికులను విజ్ఞప్తి చేశారు.

మల్లారెడ్డి హాస్పిటల్ ఆరోగ్యశ్రీ ఎంప్యానల్‌మెంట్ రద్దు చేయండి

సర్కార్‌కు మెడికల్ స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డీమ్డ్ యూనివర్సిటీ పేరిట తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేస్తున్న మల్లారెడ్డి మెడికల్, డెంటల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న టీచింగ్ హాస్పిటళ్ల ఆరోగ్యశ్రీ ఎంపానల్‌మెంట్‌ను రద్దు చేయాలని ప్రభుత్వానికి తెలంగాణ మెడికల్ స్టూడెంట్స్ అండ్ పేరెంట్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. డీమ్డ్ యూనివర్సిటీల వల్ల స్థానిక విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని వాటిని అడ్డుకోవాలని కోరుతూ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకు అసోసియేషన్ ప్రెసిడెంట్ దాసరి రవి ప్రసాద్, తదితరులు ఆదివారం వినతి పత్రం అందజేశారు. మల్లారెడ్డితో పాటు అపోలో, సీఎంఆర్, ప్రతిమ, ఆర్వీఎం మెడికల్ కాలేజీలు కూడా డీమ్డ్ యూనివర్సిటీ స్టేటస్ కోసం యూజీసీకి దరఖాస్తు చేసుకున్నాయనీ, ఆయా కాలేజీలకు ప్రభుత్వం నుంచి అందుతున్న అన్ని రకాల ప్రోత్సాహాలను నిలిపివేయాలని, ఆయా కాలేజీలకు అనుబంధంగా ఉన్న టీచింగ్ హాస్పిటళ్ల ఆరోగ్యశ్రీ ఎంప్యానల్‌ను రద్దు చేయాలని మంత్రిని కోరారు. రాష్ట్రంలో ఉన్న ప్రయివేటు మెడికల్ కాలేజీలకు డీమ్డ్ హోదా ఇవ్వకుండా యూజీసీని అడ్డుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని, ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

EDUCATION
* B.TECH, AG. BSC (ICAR), BVSC, BAMS, BHMS, BPT LOW FEE
Ph: 9154097528

ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు : ఆరుగురు మృతి

ఉత్తరాఖండ్ : కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల .... ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడటంతోపాటు వరదలొచ్చాయి. ఈ వరదల్లో చిక్కుకొని ఆరుగురు మృతి చెందగా, మరో ఇద్దరు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా కుమావోన్ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం ఉదయం 8.30 గంటల వరకు 24 గంటల వ్యవధిలోనే కుమావోన్ ప్రాంతంలోని హల్ద్వానీలో 337, నైనిటాల్‌లో 248, చంపావత్‌లో 180, చోర్గాలియాలో 149, రుద్రాపూర్‌లో 127 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా 324 రోడ్లపై రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్లపై భారీ బండరాళ్లు, శిథిలాలు పేరుకుపోయాయి. రాకపోకలు సజావుగా సాగేందుకు వీలుగా ఈ మార్గాలను తెరిచేందుకు కష్టి చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ వర్షాలు చార్ దామ్ యాత్రపైనా తీవ్ర ప్రభావం చూపాయి. యాత్రకు వెళ్లే మార్గంలో తరచూ రోడ్లు మూతపడుతుండటంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.

ఏపీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌లపై వేటు

- పిఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్‌గున్ని సస్పెన్షన్
- నటి జత్వానీ అరెస్ట్ వ్యవహారంలో ప్రభుత్వ ఆదేశాలు

పిఎస్ఆర్ ఆంజనేయులు

కాంతిరాణా టాటా

విశాల్ గున్నీ

అమరావతి : ముంబై నటి కాదంబరీ జెత్వాని కేసులో రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంతో ప్రమేయం ఉందన్న అభియోగాలు ఎదుర్కొంటున్న ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై వేటు వేసింది. ప్రస్తుతం వెయిటింగ్‌లో వున్న మాజీ ఇంటలిజెన్స్ చీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులు, మాజీ విజయవాడ సిటీ పోలీస్‌కమిషనర్ కాంతిరాణా టాటా, మాజీ విజయవాడ డిసిపి విశాల్ గున్నిను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ జిఓ నంబర్ 1590, 1591,1592ను ఆదివారం విడుదల చేశారు. ఈ కేసులో ఇప్పటికే ఇబ్రహీంపట్నం సిఐ సత్యనారాయణ, ఎసిపి హనుమంతరావులను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో రాష్ట్ర డీజీపీ ఇచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగా తనపై అన్యాయంగా కేసు పెట్టి, తల్లిదండ్రులను అరెస్టు చేశారని నటి జత్వానీ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఒక పారిశ్రామికవేత్తపై ముంబయిలో తాను పెట్టిన కేసును వెనక్కి తీసుకునేలా చేసేందుకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. ఉదయం 6.30 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే ముంబాయిలో వున్న తనను 7.30 గంటలకు తల్లిదండ్రులతోపాటు అరెస్టు చేయడం కుట్రలో భాగమేనని ఆమె తెలిపారు. పిఎస్ఆర్ ఆంజనేయులు నేతృత్వంలోనే తనను అక్రమంగా నిర్బంధించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. విద్యాసాగర్‌ను వెంటనే అరెస్టు చేయాలని, తనను వేధించిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకొని తనకు, తన కుటుంబ సభ్యులకు పోలీసు రక్షణ కల్పించాలని కాదంబరి జెత్వాని ఫిర్యాదులో వివరించారు. ఐపీఎస్ అధికారులపై ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారంపై విచారణకు డీజీపీ తిరుమల రావు ఆదేశించారు. విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు జరిపిన విచారణలో ఈ వ్యవహారంలో అనేక లొసుగులు బయటపడ్డాయి. ఈ మేరకు ఆయన నివేదిక రూపొందించి డీజీపీకి అందజేశారు. దీని ఆధారంగా డీజీపీ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఉన్నతస్థాయిలో ఉన్న ఐపిఎస్ అధికారులు అధికార దుర్వినియోగానికి ఎలా పాల్పడ్డారో వివరించారు. రాష్ట్రప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆ అంశాలనే పేర్కొంటూ ఒక్కో అధికారి పేరుతో విడివిడిగా జిఓలు జారీ చేసింది.

పిఎస్ఆర్ ఆంజనేయులును సస్పెండ్ చేస్తూ జారీ చేసిన జిఓలో ఆయన జనవరి 31న విజయవాడ సిటి కమిషనర్ కాంతిరాణా టాటా, డీసీపీ విశాల్‌గున్నిని సీఎంఓకు పిలిపించి ముంబాయిలో వున్న సినీనటి కాదంబరి జత్వానిని అరెస్ట్ చేయాల్సిందిగా, మౌఖికంగా ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఆయన పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు జిఓలో తెలిపారు. 'ఆధారాలు లేకుండా, అసంపూర్తిగా ఉన్న ఫిర్యాదును ఆధారంగా తన ఉద్యోగ హోదాను అడ్డుపెట్టుకుని ఆదేశాలు జారీ చేశారు' అని పేర్కొన్నారు.

తమ పౌరులను చంపుకున్న ఇజ్రాయిల్

- నెతన్యాహూ సైనిక దాడుల్లోనే బందీల మృతి

రఫా : ఇజ్రాయిల్ యుద్ధోన్మాదానికి తన సొంత ప్రజలు కూడా బలైపోతున్నారు. ప్రపంచ దేశాలన్నీ దాడులు ఆపేయాలని కోరినా.. అమెరికా, యూరప్ దేశాల అండదండలతో మితవాద ప్రధాని నెతన్యాహూ ప్రభుత్వం గాజాపై అమానవీయ దాడులకు తెగబడుతూనేవుంది. వైమానిక దాడులతో విరుచుకుపడుతూ నిత్యం వేలాది మంది అమాయక పాలస్తీనియన్లను బలి తీసుకుంటోంది. వీరిలో అత్యధిక మంది చిన్నారులూ, మహిళలే కావడం దుర్మార్గం. కాగా ఇజ్రాయిల్ యుద్ధోన్మాద దాడుల్లో తన సొంత పౌరులను కూడా బలితీసుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాలస్తీనా సాయుధ బలగాల చేతిలో బందీలుగా ఉన్న ఇజ్రాయిల్ పౌరుల్లో గతేడాది నవంబరులో ముగ్గురు చనిపోయినట్లు నెతన్యాహూ ప్రభుత్వం ఇదివరకే ప్రకటించింది. అయితే ఆ ముగ్గురు కూడా ఇజ్రాయిల్ సైన్యం గాజాపై జరిపిన క్షిపణిదాడుల వల్లే చనిపోయారని నెతన్యాహూ సైన్యం ఆదివారం ప్రకటించింది. ఆ ముగ్గురు బంధీల మృతదేహాలను గతేడాది డిసెంబరులోనే ఇజ్రాయిల్‌కు తరలించారు. చనిపోయిన బందీలను కార్పొరల్ నిక్ బేయిజర్, సర్జంట్ రాన్ షెర్మాన్, ఫ్రెంచ్ ఇజ్రాయిలీ ఎలియా టోలెడానోగా గుర్తించారు. వీరి భౌతికకాయులకు పోస్టుమార్టం నిర్వహించగా దిగ్భ్రాంతికర వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఇజ్రాయిల్ ఆరోపిస్తున్నట్లుగా వారంతా పాలస్తీనా సాయుధుల చేతిలో చనిపోలేదని, ఇజ్రాయిల్ వైమానిక దాడుల్లోనే చనిపోయారని నిర్ధారణ అయ్యింది. శక్తివంతమైన ఐడీఎఫ్ క్షిపణిదాడిలోనే ఈ ముగ్గురు చనిపోయినట్టు తేలిందని ఇజ్రాయిల్ సైన్యం ప్రకటించింది.

ఫారం నెం.యుఆర్‌సి-2

కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నోటీసు ఇవ్వవలసిన ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి), కంపెనీల (రిజిష్టర్ చేయుటకు అధికారం ఇవ్వబడిన) రూల్స్, 2014 లోని రూల్ 4(1)నకు అనుగుణంగా)

1. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా వాటాల ద్వారా కంపెనీ లిమిటెడ్‌గా లేదా హామీ చేత కంపెనీ లిమిటెడ్‌గా లేదా ఒక అన్‌లిమిటెడ్ కంపెనీగా..కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI యొక్క పార్ట్I క్రింద రిజిస్టర్డ్ పార్ట్నర్‌షిప్ కంపెనీ/ఎల్ఎల్‌పి/కో-ఆపరేటివ్ సొసైటీ/సొసైటీ/ట్రస్ట్/ ఒక బిజినెస్ ఎంటిటీగా నమోదు కాబడుతున్న **శ్రీ పావనా ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్** కు సంబంధించి రిజిస్ట్రార్ ఎట్ హైదరాబాద్ వారికి ఇరవై ఒక్క రోజుల తరువాత.. కానీ, ముప్పై రోజులు ముగియుటకు ముందే దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించబడిందని కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366 యొక్క సబ్-సెక్షన్ (2)నకు అనుగుణంగా తెలియజేస్తున్నాం.

2. కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు దిగువ విధంగా కలవు :
భూమి అభివృద్ధి మరియు లేఅవుట్‌ను ప్లాట్లుగా తయారు చేయుట, సివిల్ కన్‌స్ట్రక్షన్స్ పనులు, ఫ్లాట్ల నిర్మాణంలో మరియు వ్యక్తిగతంగా డెవలపర్స్ మరియు ప్రమోటర్స్ మరియు ఆచారంగా, సాధారణంగా మరియు సౌకర్యవంతంగా ఏదైనా ఇతర వ్యాపారాలు కొనసాగించుట..

3) ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమొరాండం మరియు ఆర్టికల్స్ అఫ్ అసోసియేషన్ యొక్క ప్రతిని ఆఫీసు:దోర్ నెం. 7-91/4, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.11,సర్వే నెం.159, బృందావన్ కాలనీ, నార్సింగి, రంగారెడ్డి-500035, తెలంగాణ వద్ద పరిశీలించుకోవచ్చును.

4) ఈ దరఖాస్తును వ్యతిరేకించదలచిన ఏ వ్యక్తి అయినా వ్రాతపూర్వకంగా వారి అభ్యంతరాలను, ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఇరవైఒక్క రోజుల్లోపు రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్(సిఆర్సి), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫెయిర్స్(ఐఐసిఏ), ఫ్లాట్ నెం.6, 7, 8, సెక్టార్-5, ఐఎంటి మనేసర్, జిల్లా గుర్గావ్(హర్యానా),పిన్‌కోడ్-122050 వారికి, కంపెనీకీ దీని రిజిష్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో వ్రాతపూర్వకంగా తెలియజేయవలెను.

తేది : 16 సెప్టెంబర్, 2024
దరఖాస్తుదారుల పేర్లు
1. శ్రీ. పోరెడ్డి సందీప్
2. శ్రీ. పోరెడ్డి ప్రదీప్‌రెడ్డి

శ్రీ పావనా ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ కొరకు
సం/- పోరెడ్డి ప్రదీప్‌రెడ్డి
పార్ట్‌నర్.

ప్రదేశం : హైదరాబాద్

pnb Housing Finance Limited
రిజిస్టర్డు ఆఫీసు: 9వ ఫ్లోర్, అంతిక్షిత భవన్, 22, కెజి మార్గ్, న్యూఢిల్లీ-110001. , PH : 011-23357171, 23357172, 23705414, Website : www.pnbhousing.com
బ్రాంచ్ ఆఫీసు: 4వ అంతస్తు, హోల్డ్ డెవిడ్‌సన్ షోరూమ్ పైన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

ఎప్పటికే, క్రింది సంతకందారు పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ క్రింద& ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క రూల్ 8(1)ను అనుసరించి మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువగల సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు/ల స్వీకరణ తేదీనకు/నోటీసు(ల) తేది నుండి 60 రోజుల్లోగా వారిఖాతా ఎదురుగా పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా సంబంధిత రుణగ్రహీత/లను ప్రతి ఖాతాఎదురుగా పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు/లు జారీచేయబడినవి.
రుణగ్రహీత/లు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్13(4) క్రింద ఆతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తులను ప్రతి ఖాతాకు ఎదురుగా పేర్కొన్న తేదీలలో స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రధానంగా రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఏవిధమైన లావా